# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 181 గురువారం 12- 03 - 2026 పేజీలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: **98497 07349**


## యువరాజుకి ఏమీ తెలీదు: ప్రధాని మోదీ




**తిరువనంతపురం, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు.బుధవారం కేరళలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.




## స్పీకర్‌పై అవిశ్వాసం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు: కేంద్ర హోంమంత్రి

**ఇంటర్నెట్ డెస్క్:** పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఒక స్పీకర్ పై ఇలాంటి తీర్మానం రావడం దురదృష్టకరమని, ఇది పార్లమెంటరీ సంప్రదాయాలను కించపరచడమే అని ఆయన పేర్కొన్నారు. స్పీకర్ స్థానాన్ని రాజకీయ కోణంలో చూడటం తగదని అమిత్ షా స్పష్టం చేశారు. హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. 'స్పీకర్ పదవికి రాజకీయాలతో సంబంధం లేదు. సభలో ఆయన అందరివాడు, అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే స్పీకర్ ఎంపిక జరిగింది. అటువంటి వ్యక్తి నిబద్ధతను, నిష్పక్షపాత వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం లేదు' అని ఆయన వ్యాఖ్యానించారు. సభా నిబంధనలను కాంగ్రెస్ పార్టీ పదే పదే ఉల్లంఘిస్తోందని అమిత్ షా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం సభలో అమలవుతోన్న నిబంధనలు నెహ్రూ కాలంలో రూపొందబడ్డాయి, వాటిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సభా మర్యాదలను కాపాడటంతో ప్రతిపక్షాలు విఫలమవుతున్నాయి, నిబంధనలను పాటించకుండా స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు' అని అన్నారు.




## కలెక్టర్ల కాన్ఫరెన్స్

### వివిధ అంశాలపై లక్ష్యాలను నిర్దేశించిన సీఎం

**అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ హిట్.. ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్దామని సీఎం తెలిపారు.


2లో


## జగన్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మంత్రి నారా లోకేష్



**అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు ఎక్స్ వేదికగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అభివృద్ధి నిరోధకుడుగా పేరుగాంచిన జగన్ రెడ్డి.. మళ్లీ విమర్శల దాడి చేస్తున్నారంటూ మంత్రి ఫైర్ అయ్యారు.'జగన్ అమరావతిని వ్యతిరేకించారు. అలానే విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారు. ఐటీ ఉద్యోగ కల్పనకు వ్యతిరేకంగా జగన్(రా జీుస్త్రుుఅ).. తన పార్టీ నేతలతో కోర్టులో పిల్స్ వేయిస్తున్నారు. వైజాగ్‌లో ఏర్పాటు చేస్తున్న గూగుల్, ఏఐ హబ్ కు వ్యతిరేకంగా వైసీపీ ఎంపీతో కోర్టులో పిల్ వేయించారు. ఏపీ యువత, అభివృద్ధి అంటే జగన్‌కు ఎందుకు వ్యతిరేకతో అర్థం కావడంలేదు. వారు ఎన్ని అవరోధాలు సృష్టించిన ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ఎవరు ఆపలేరు' అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## రాజధాని అమరావతిలో భారీ అగ్నిప్రమాదం..

### విచారణకు ఆదేశించిన ప్రభుత్వం



**అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సెస్ రోడ్డులో చోటు చేసుకున్న భారీ అగ్ని ప్రమాద ఘటనపై ఏపీ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ అగ్ని ప్రమాదం.. ప్రమాదవశాత్తు జరిగిందా? లేక కుట్ర ఏమైనా ఉందా? అనే కోణంలో విచారణ జరపాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. కాగా సమీప పోలంలో నుంచి మంటలు వచ్చాయని ఎల్ అండ్ టీ ప్రతినిధులు వెల్లడించారు. పోలం నుంచి పైపుల వరకు గడ్డి పేర్చి.. పైపులకు నిప్పు పెట్టినట్లు అనవాళ్లు ఉన్నాయని అంటున్నారు. ఈ ప్రమాద ఘటన స్థలానికి ఫోరెన్సిక్ బృందం ఇప్పటికే చేరుకుంది.మరో వైపు పోలాల వైపు నుంచి మంటలు అంటుకుంటూ వచ్చాయని ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. అయితే ఈ ప్రమాదంపై పలు సందేహాలను స్థానికులు వ్యక్తం చేశారు. దీంతో


2లో




## పానిక్ హార్వెస్టింగ్ చేయొద్దు..

**అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మధ్యప్రాచ్యం దేశాల్లో ఉద్రిక్తతలు, గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితులపై ఆక్వా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ


2లో

## రాజధాని అమరావతిలో భారీ అగ్నిప్రమాదం.. విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

ప్రభుత్వం ఈ ఘటనపై విచారణకు ఆదేశించింది. ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాయి. మంటలు అదుపులోకి వచ్చాయని ఫైర్ డీజీ వెంకట రమణ వెల్లడించారు. అగ్నికి ఆహుతి అయిన పైప్ లైన్లు అన్ని ఏడు రకాల ఎమినిటీస్ కల్పించేందుకు ఉంచినవని అధికారులు వెల్లడించారు. ఇవన్నీ పీవీసీ పైపులని.. చాలా ఖరీదైనవని అధికారులు వివరించారు.

## పానిక్ హార్వెస్టింగ్ చేయొద్దు..

సభ్యులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రొయ్యల రైతులు పానిక్ హార్వెస్టింగ్ చేయవద్దని మంత్రి సూచించారు. మధ్యప్రాచ్యం దేశాలకు భారత సముద్ర ఆహార ఎగుమతులు కేవలం 3 -- 4 శాతం మాత్రమే అని మంత్రి వెల్లడించారు ఇతర దేశాలకు సముద్ర ఆహార ఎగుమతులు యథావిధిగా కొనసాగుతున్నాయని వివరించారు. అమెరికా మార్కెట్‌లో త్వరలో రొయ్యల డిమాండ్ పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా 50, 60 కౌంట్ రొయ్యలకు అక్కడ మంచి డిమాండ్ ఉందని తెలిపారు. కంటైనర్ల కొరత ఉందన్న వార్తలు అసత్యమని చెప్పారు మంత్రి. అలాంటి వదంతులు రాకుండా ఎగుమతుల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. రైతులు వదంతులను నమ్మకుండా ఆక్వాకల్చర్ కార్యకలాపాలను కొనసాగించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జ్:** షాలెం మినిస్ట్రీస్ కోచర్ల – ప్రసిడెంట్ ఐ .కుమార్ చట్రగడ్డపాడు గ్రామంలో ఇటుకల బట్టి వద్ద యానదుల మరియు ఎరుకల అయినా వృద్ధులకు వితంతువులకు దుప్పట్ల పంపిణి చేయడము జరిగింది.

## వివాహ ఖర్చులు నిమిత్తం ఏటుకూరి బ్రహ్మయ్య పదివేల రూపాయల ఆర్థిక సహాయం




**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన ఎల్లప్పుడూ ఉంటుందని పెదకూరపాడు మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య నిరూపించారు. పెదకూరపాడు మండల కేంద్రంలో సినిమా హాల్ సెంటర్ నందు ముస్లిం మైనార్టీ పేద మహిళలకు తల్లిదండ్రులు కోల్పోయిన షేక్ కమల్ బి కి వివాహ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య బుధవారం అందించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆంద్ర ప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు గళ్ళ బాబురావు, మాజీ ఉప సర్పంచ్ షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ రఫీ (మలట్) షేక్ గాలి సైదు, నాగారం మస్తాన్వలి, పటాన్ ఆయుబ్ ఖాన్ , షేక్ కరిముల్లా , షేక్ మహమ్మద్ హనీ , షేక్ మాబుజాని , షేక్ జానీ, షేక్ మస్తాన్ , షేక్ నాగుల్ మీరా ,తదితరులు పాల్గొన్నారు

## నతులు జాప్యం లేకుండా పరిష్కరించాలి: బాపట్ల ఎమ్మెల్యే

**మార్చి 11 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన విడతలను జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం బాపట్ల నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి నేరుగా వినతి పత్రాలను స్వీకరించారు. ప్రధానంగా పెన్షన్, రేషన్‌కు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందజేస్తానన్నారు.



## కలెక్టర్ల కాన్ఫరెన్స్.. వివిధ అంశాలపై లక్ష్యాలను నిర్దేశించిన సీఎం

**విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలు**

ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగదారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వారా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

**5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యం**

అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**ముందే సాగుకు సిద్ధం అవుదాం..**

విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంట్రప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు.

**నీటి సంరక్షణా చర్యలు..**

సమర్థ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 మీటర్ల మేర భూగర్భజలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 మీటర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మెర్జెన్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు.

**జులై నాటికి వెలిగొండ పూర్తి**

ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని సీఎం అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్‌ను ముందుకు తీసుకువచ్చేలా ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ.14 వేల కోట్ల విద్యుత్ సబ్సీడీలు భారం తగ్గుతుందన్నారు. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తామని... 30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్ట్‌ను 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

**భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీ...**

2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. పిటిషన్ కల్చర్‌ను తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలని... అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని తెలిపారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.


## నిరుద్యోగ యువతకు స్వయంఉపాధి శిక్షణ తరగతులు.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (రూరల్)–**యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారు యువత ఉపాధి కల్పనకై యూనియన్ బ్యాంక్ సోషల్ డెవలప్మెంట్ ట్రస్ట్, డి ఆర్ డి ఏ, నాబార్డ్, మరియు ఇతర ప్రభుత్వ సంస్థల వారి సహకారం తో నరసరావుపేట మండలం రావిపాడు గ్రామంలో యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కార్యాలయంను ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా సంస్థ ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను సంస్థ డైరెక్టర్ నీలోఫర్ వివరించారు.యువత తమ కాళ్లపై తాము నిలబడి జీవనం సాగించడం కొరకు ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయనిఅన్నారు. పల్నాడు జిల్లా లోని నిరుద్యోగ యువతి యువకులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వారు నిరుద్యోగ యువతి, యువకులకు కోసం 64 రకాల శిక్షణ కోర్సులు ప్రవేశపెట్టారని వాటిల్లో టైలరింగ్, కంప్యూటర్, సెల్ ఫోన్ రిపేర్,మగ్గంవర్క్,పుట్ట గొడుగుల తయారీ,అగర్ బత్తిల తయారు, బ్యూటీషియన్,ద్విచక్ర వాహన రిపేర్,పాడి పరిశ్రమ,ఫోటో గ్రఫి,సి సి కెమెరా,సేఫ్టీ అలారం సర్వీస్,ఎలక్ట్రికల్ లాంటి ముఖ్యమైన కోర్సులు ఉన్నాయని శిక్షణ పొందిన అభ్యర్థులు బ్యాంక్ ఋణం పొందుటకు సంస్థ తగిన సహాయ సలహాల సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ తరగతులు ఉదయం 09-30 నుండి సాయంత్రం 05-30 వరకు జరుగుతాయని, కార్యాలయంలోనే అల్పాహారం,భోజన సదుపాయాలు ఉంటాయని,కోర్స్ ను బట్టి శిక్షణ కాలం ఉంటుందని గరిష్ట కాల పరిమితి 30 నుండి 40 రోజులు ఉంటుందని, శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు చేసిన



కోర్స్ లకు సంబంధిత సర్టిఫికెట్ లు అందిస్తారని తెలిపారు.శిక్షణ కొరకు అభ్యర్థుల వయో పరిమితి 19 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలని కనీస విద్యార్హత తెలుగు చదవడం, వ్రాయడం తెలిసి ఉండాలని ఉండాలని అన్నారు.శిక్షణ తీసుకోదలచిన వారు రేషన్ కార్డు,ఆధార్ కార్డ్ జిరాక్స్, నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, బయోడేటాతో రావిపాడు గ్రామం మెయిన్ రోడ్ లోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కార్యాలయం నందు సంప్రదించాలని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావును ఘనంగా సత్కరించిన కుక్కమూడి ప్రసాద్



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కాకుమాను శ్రీనివాసరావును బుధవారం గుంటూరు నగరం చుట్టుగుంట లోని మార్కెటింగ్ కమిషనరేట్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ నందు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి ఆయనను ఘనంగా సత్కరించి అభినందనల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ గా కాకుమాను శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టటం సంతోషంగా ఉందని విభజన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన మార్కెటింగ్ శాఖ ప్రథమ డైరెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నారన్నారు. గతంలో ఆయన ఏ శాఖలో పనిచేసిన ఆ శాఖకు వన్నెతెచ్చారని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. కార్యక్రమం లో బాండెడ్ లేబర్ పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత ప్రజా ఫ్రంట్ వ్యవస్థాపకులు చింతపల్లి లాజర్ బాబు,పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేగల నాగేశ్వరరావు,
షేక్ నాగుల, షేక్ జహీరాబీ తదితరులు పాల్గొన్నారు.

## కొరిశపాడు మండలంలో పశువులకు గాలికుంటు టీకాలు

**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 16వ తేదీ నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ రాంబాబు బుధవారం తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాల వారీగా టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.గాలికుంటు వ్యాధి పశువులకు సోకితే పాల ఉత్పత్తి తగ్గడంతో పాటు రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన చెప్పారు. ఈ వ్యాధి వేగంగా వ్యాపించే లక్షణం ఉండటంతో ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించడం ఎంతో అవసరమని సూచించారు.మండలంలోని రైతులు తమ పశువులను నిర్దేశించిన తేదీలలో మీ గ్రామాలలో తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ సిబ్బంది గ్రామాల వారీగా నిర్వహిస్తారని తెలిపారు. రైతులు సహకరించి పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.



క్రై కౌంటర్ గుంటూరు

# ఘనంగా సౌమిత్ పుట్టినరోజు వేడుకలు విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ లింగంగుంట్ల గ్రామానికి చెందిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సౌమిత్ చౌదరి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా అభిమానుల మధ్య లింగంగుంట్ల గ్రామంలో నిర్వహించారు . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చౌదరికి నియోజకవర్గ నాయకులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. చౌదరి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో భవిష్యత్తులో జరుపుకోవాలని చౌదరి కుటుంబం కలకాలం వర్ధిల్లాలని నాయకులు కోరుకున్నారు. ఈ సందర్భంగా చౌదరి ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు రమేష్, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, మాజీ ఎంపీపీ, సీనియర్ నాయకులు బెల్లంకొండ గోపాలరావు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృతరావు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, సత్తెనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మన్యం శివ నాగమల్లేశ్వరరావు, జలాలపురం నాయకులు సరిపుడి గోపి, నియోజకవర్గ యువగలం అధ్యక్షులు కోట అనిల్, యువగలం కోఆర్డినేటర్ ఏటుకూరి సురేష్, మండల తెలుగు యువత నాయకులు గల్లా శివ, పాటిబండ్ల బాలయ్య, జంగాల వరప్రసాద్, బత్తుల రమేష్, ఘట్టమనేని భాస్కర్, మోదుగుల చంద్రశేఖర్ ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున హాజరయ్యారు.


# ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు ఘన సన్మానం.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల సమీక్షలో నరసరావుపేట నియోజకవర్గం "ఏ "గ్రేడ్ సాధించడమే కాకుండా పల్నాడు జిల్లాలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ మండల కూటమి మరియు బీసీ సంఘ నాయకులు,ముస్లిం మైనారిటీ నాయకులు శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబును పూలమాలాలతో, దుశాలవాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల మరియు మంత్రుల నియోజకవర్గాల తర్వాత రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాలలో నరసరావుపేట నియోజకవర్గం 3వ ర్యాంకు సాధించి పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి పథంలో నరసరావుపేట 2వ స్థానంలో నిలవడం ఎమ్మెల్యే చదలవాడ దార్శనికతకు, నియోజకవర్గం పట్ల ఆయనకు ఉన్న శ్రద్ధకు నిదర్శనమని నాయకులు కొనియాడారు. ఈ అద్భుత విజయానికి టిడిపి,జనసేన,బిజెపి ముఖ్య నేతలు మరియు బీసీ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే అరవిందబాబును కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో నియోజకవర్గ ప్రజల సహకారంతో నరసరావుపేటను అభివృద్ధిలో రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. నియోజకవర్గానికి "ఏ" గ్రేడ్ రావడం తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు,తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వస్త్ర బహూకరణ వేడుకలో పాల్గొన్న గజ్జల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** బత్తుల వారి నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల నకరికల్లు మండలం నకరికల్లు గ్రామంలో బత్తుల గంగయ్య భార్గవి కుమార్తె వైష్ణవి నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవ రెడ్డి , రాష్ట్ర సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ పాలూరి రాజశేఖర్ రెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి పరమేశ్వర్ రెడ్డి ,జిలానీ ,పోటు వెంకటరావు , పిట్టమల్ల వెంకట్ రావు , చంద్ర శేఖర్ రెడ్డి , వెంకటేశ్వరరెడ్డి , పోటు వెంకటేశ్వర్లు, బత్తుల గోపి , బత్తుల శ్రీను, బత్తుల విజయ్ ,ఆవుల బుజ్జి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ బాధ్యతలు చేపట్టిన మోజ్తబా ఖమేనీ ఎక్కడికి వెళ్లారు..

ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన కుమారుడు మోజ్తభా ఖమేనీ అదృశ్యం అయ్యారని కొందరు, యుద్ధంలో గాయపడ్డారని మరికొందరు పుకార్లు రేపుతున్నారు. ఇంకా కొందరు అయితే ఆయన చనిపోయి ఉండొచ్చని కూడా ఊహాగానాలు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఇందుకు సంబంధించిన చర్చలు చేస్తుండగా.. ఇరాన్ అధికార వర్గాల్లో తీవ్ర కలకలం రేగుతోంది. ఇరాన్ ప్రభుత్వ అధికారిక టెలివిజన్ ఛానల్ సోమవారం ఒక ఆసక్తికర వార్తను ప్రసారం చేసింది. మోజ్తబా ఖమేనీని "జాన్‌బాజ్ ఆఫ్ రంజాన్" (యుద్ధంలో గాయపడిన యోధుడు) అని సంబోధించింది. అంటే ఆయన యుద్ధ సమయంలో గాయపడ్డారనే విషయాన్ని పరోక్షంగా ఒప్పుకున్నట్లు అయింది. అయితే ఆ గాయం ఎలా అయింది? దాని తీవ్రత ఎంత? అనే వివరాలను మాత్రం వెల్లడించలేదు. దీంతో ఆయన గాయపడ్డ విషయం నిజమేనని అంతా నమ్ముతున్నారు. అయితే ఆయన ప్రస్తుతం దేశ వ్యవహారాలను నడిపించే స్థితిలో ఉన్నారా లేదా అనే దానిపై స్పష్టత లేకపోవడం కూడా అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. మోజ్తబా ఖమేనీ అదృశ్యంపై వస్తున్న వార్తలను అణచివేసేందుకు ఇరాన్ మీడియా వింత ప్రయత్నాలు చేస్తోంది. ఆయన కొత్త ఫోటోలు, ప్రస్తుత వీడియోలు విడుదల చేయలేక.. పాత దృశ్యాలను, ఏఐ ద్వారా సృష్టించిన కృత్రిమ చిత్రాలను వాడుతూ అంతా సాధారణంగానే ఉందని నమ్మించే ప్రయత్నం చేస్తోంది. దీనిపై విపక్షాలు మండిపడుతున్నాయి. అసలు దేశాన్ని ఎవరు నడిపిస్తున్నారని, మోజ్తబా కేవలం ఒక బొమ్మగా మాత్రమే ఉన్నారా అని ప్రశ్నిస్తున్నారు. అలీ ఖమేనీ



కుమారుడైన మోజ్తబా.. గత కొన్నేళ్లుగా తెర వెనుక ఉండి ఇరాన్ భద్రతా వ్యవహారాలను నడిపించారు. అయితే ఇప్పుడు కీలక సమయంలో ఆయన బహిరంగంగా కనిపించకపోవడం సైన్యంలో కూడా అయోమయాన్ని కలిగిస్తోంది. ఒకవేళ ఆయనకు ఏదైనా జరిగితే.. వారసుడిగా ఎవరిని నియమిస్తారనే చర్చ కూడా మొదలైంది. యుద్ధ సమయంలో నాయకత్వ లేమి ఇరాన్‌కు పెద్ద దెబ్బగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. చూడాలి మరి అసలు ఏం జరిగింది, ఏం జరగబోతుంది అనేది.

# పౌర సేవల ప్రజాభిప్రాయంలో పల్నాడు జిల్లాకు రెండవ స్థానం.

పౌర సేవలే ప్రథమ కర్తవ్యం గా విధి నిర్వహణలో పల్నాడు కలెక్టర్.



**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట**పౌర సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో పల్నాడు జిల్లాకు రెండవ స్థానం లభించిందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణ,ఆర్టీసీబస్సు ప్రయాణం,విత్తనాల పంపిణీ, వైద్య సేవలు, మహిళలపై నేరాల నివారణ వంటి 39 రకాల సేవలపై చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లా రెండవ స్థానం సాధించిందని తెలిపారు. డిసెంబరు నెలతో పోలిస్తే 68.1 శాతం ఉన్న ప్రజల సంతృప్త స్థాయి 5.4 పర్సంటేజీ పాయింట్లు వృద్ధి సాధించి 73.50 శాతానికి పెరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పాలన దక్షతకు పల్నాడు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# రేషన్ షాపులు తనిఖీలు పాల్గొన్న కాంతారావు సునీత





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** నరసరావుపేట సత్తనపల్లి పట్టణాలలో రేషన్ షాపులను రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ కాంతారావు మరియు పల్నాడు జిల్లా సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ సునీత విస్తృత తనిఖీలు బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ ఇవ్వాలని అక్రమాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనానికి సక్రమంగా రేషన్ అందించాలని సూచించారు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఆక్వా ల్యాబ్ లను పరిశీలించిన శివప్రసాద్



**మార్చి 11 క్రైమ్ కౌంటర్ న్యూస్):** బుధవారం రేపల్లె డివిజన్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ ఆక్వా ల్యాబ్ ను రేపల్లె నియోజకవర్గం తెదేపా ఇన్చార్జి అనగాని శివప్రసాద్ రైతులతో కలిసి సందర్శించారు. ఆక్వా రైతులకు ల్యాబ్ ద్వారా అందిస్తున్న సేవల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. నిజంపట్నం మత్స్య శాఖ సహాయ సంచాలకులు భూక్యా సైదా నాయక్ తో కలిసి ల్యాబ్ లో జరుగుతున్న నీటి పరీక్షలు, లవణీయత, కఠినత్వము, అమ్మోనియా, ఐరన్, నైట్రేట్, నైట్రైట్ వంటి వివిధ పరీక్షలను పరిశీలించారు. ఆక్వా రైతులు ల్యాబ్ ను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు పొందాలని ఆయన సూచించారు.

## భూ వివాదాలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు చర్యలు: మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భూ వివాదాలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖల్లో స్పీడప్ డెలివరీపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఈరోజు(బుధవారం) అమరావతిలోని సచివాలయంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి అనగాని పాల్గొని మాట్లాడారు. ఏపీలో సుమారు నాలుగున్నర కోట్ల ఎకరాల భూమి ఉంటే... అందులో 22ఏ నిషేధిత జాబితాలో కోటి 95 లక్షల ఎకరాల భూమి చేర్చారని ప్రస్తావించారు. గ్రామసభలు నిర్వహించి ప్రతి గ్రామంలోనూ నిషేధిత జాబితాలో ఉన్న భూముల వివరాలను అధికారులు ప్రకటించాలని సూచించారు. ప్రతి రైతుకు తన భూమి గురించి అవగాహన కల్పించేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. ప్రపంచమంతా యుద్ధంతో విధ్వంసం జరుగుతుంటే.. ఏపీ మాత్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని వ్యాఖ్యానించారు. ఏపీని మరింత ముందుకు నడిపించేందుకు స్పీడప్ డెలివరీ గవర్నెన్స్‌ను పెంచేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాలనలో వేగాన్ని పెంచుతూనే.. ప్రజలకు సర్కార్‌పై సంతృప్తిని కూడా పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు అన్ని శాఖల్లోనూ 90 శాతం ప్రజల సంతృప్తిని సాధించాలని.. రెవెన్యూ శాఖలో రిజిస్ట్రేషన్ సేవలపై ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని అన్నారు. భూ వివాదాలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు కలెక్టర్లు కూడా తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలపాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు.

## స్పీకర్ ఓంబిర్లాపై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం




**న్యూఢిల్లీ, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో బుధవారంనాడు వీగిపోయింది. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు. రాహుల్ గాంధీ, అమిత్‌షా, రవిశంకర్ ప్రసాద్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా... మూజువాణి ఓటుతో ప్రతిపక్షాల తీర్మానం వీగిపోయింది. ఆ వెంటనే లోక్‌సభను గురువారంనాటికి ప్యానెల్ స్పీకర్ వాయిదా వేశారు.

## హౌసింగ్ ఇంచార్జ్ ఏఈగా కిషోర్ బాబు బాధ్యతలు స్వీకరణ



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మండల హౌసింగ్ ఇంచార్జ్ ఏఈగా కిషోర్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఈ దుర్గా రమేష్ ఆయనకు నియామక ఉత్తర్వుల ప్రతిని అందజేశారు. అనంతరం హౌసింగ్ శాఖ సిబ్బంది కిషోర్ బాబుకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలను సమర్ధంగా అమలు చేస్తానని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. మండల ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు కట్టుబడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో పంగులూరు ఏఈ కిషోర్, హౌసింగ్ సిబ్బంది సౌదామిని, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో జరిగిన ఘటనలపై సీఎం ఆవేదన.. వారేం చేస్తున్నారంటూ ప్రశ్న



**అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ కొనసాగుతోంది. ప్రారంభోపన్యాసంలో ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. బాణసంచా ప్రమాదం, శ్రీకాకుళంలో డయేరియా, రాజమండ్రి పాల కల్తీ ఘటనలు తనను బాధించాయన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని సీఎం తెలిపారు. ఇకపై కలెక్టర్లు, సెక్రటరీలు ఫీల్డ్ విజిట్స్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. ఇలాంటి ఘటనలు బాధాకరమని.. ప్రజల ప్రాణాలు లెక్క చేయకుండా ఎవ్వరు వ్యవహరించినా కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. నీరు కలుషితం కావడం, పాలు కల్తీ చేయడం, బాణసంచా నిబంధనలు ఉల్లంఘన వంటి విషయాలపై సంబంధిత విభాగాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. స్వార్థపరుల చేతుల్లో పరిస్థితులు వెళ్లకుండా, ఉదాసీనతకు తావివ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కలెక్టర్లు, సీనియర్ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కలెక్టర్లు కనీసం 8 రోజులు, సీనియర్ సెక్రటరీలు 4 రోజుల పాటు ఫీల్డ్ విజిట్లు చేయాలని సూచించారు. ఇలాంటి పర్యటనల వివరాలను పోర్టల్‌లో తయారు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేలా చీఫ్ సెక్రటరీ బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో కలెక్టర్లే అని.. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదని సీఎం స్పష్టం చేశారు. ఏది వాస్తవమో అధ్యయనం చేసుకుని తగిన నిర్ణయం తీసుకునే బాధ్యత కలెక్టర్లదే అని పేర్కొన్నారు.


సంజీవని ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. స్క్రీనింగ్‌లో 72 లక్షల మందికి వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తేలిందని అన్నారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీరు అందించాలని ఆదేశించారు. గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ (జేజేఎం) కింద కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, నిధులు కోల్పోయామని విమర్శించారు. పాత స్కీమ్‌ను రూ.28 వేల కోట్లను ఖర్చు చేసేలా 2028 వరకు పొడిగించారని.. ఇది సంతోషకరమని తెలిపారు. రెండేళ్లలో జేజేఎం పథకాన్ని పూర్తి చేసి ప్రతి ఇంటికీ కుళాయి అందించాలని, స్థానిక నీటి వనరుల నుంచి నీటిని సరఫరా చేసేలా చూడాలని సూచించారు. పైప్‌లైన్ల కోసం రోడ్లు తవ్వి మళ్లీ సరిచేయకుండా వదిలేస్తున్నారని... ఈ విషయంలో ఖచ్చితంగా ఉండాల్సిందే అని సీఎం ఆదేశించారు. మ్యాజిక్ డ్రెయిన్లు వేగంగా పూర్తి చేయాలన్నారు సీఎం. ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటర్నెట్ అందించే ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. మూడేళ్లలో ఇల్లు, ఇంటి జాగా అందించాలని.. ఉగాదికి 2.50 లక్షల మందికి, జూన్‌లో మరికొందరికి ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు అమలులోకి వస్తున్నాయని తెలిపారు. ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ మార్చి 15 నుంచి ప్రారంభమవుతుందని, కనీసం 50 మున్సిపాలిటీలకు అవార్డులు రావాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# లోక్‌సభ స్పీకర్‌పై రాహుల్ ఆరోపణలకు అమిత్ షా కౌంటర్



**ఢిల్లీ, మార్చి 11:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత మాట్లాడేందుకు స్పీకర్ సమయం ఇవ్వడం లేదంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన విమర్శలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇవాళ(బుధవారం) ప్రతిపక్ష పార్టీలు లోక్‌సభలో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. ఈ సందర్భంగా జరిగిన చర్చలో అధికార బీజేపీ నేతలు.. కాంగ్రెస్ సభ్యుల విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష నేతకు స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదంటూ కాంగ్రెస్ ఎంపీలు చేసిన ఆరోపణలు అవాస్తమని హోం మంత్రి అమిత్ షా అన్నారు. అమిత్ షా మాట్లాడుతూ..' స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదంటూ ఎవరైతే విమర్శలు చేస్తున్నారో.. ఆ నేత.. పార్లమెంట్ సమావేశాల హాజరు విషయంలో వెనుకున్నారు. సమస్యల గురించి ప్రస్తావించేందుకు స్పీకర్ అవకాశం ఇచ్చినప్పటికీ సభ నుంచి కాంగ్రెస్ ఎంపీలు పారిపోతున్నారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదంటూ ఎప్పుడూ ఫిర్యాదులు చేసే రాహుల్ గాంధీకి నేను ఒక సూటీ ప్రశ్న అడుగుతున్నాను. మాట్లాడటం ఎవరు డిసైడ్ చేస్తారు?. స్పీకరా?. కాదు కదా.. మీరు మాత్రమే నిర్ణయించుకోవాలి. కానీ, మీరు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు జర్మనీ, ఇంగ్లండ్ లో ఉంటారు' అని అమిత్ షా అన్నారు. 'ఈ 18వ లోక్ సభలో కాంగ్రెస్ ఎంపీలకు157 గంటలు 55 నిమిషాలు మాట్లాడారు. అయితే ప్రతిపక్షనేత ఎంత మాట్లాడాడు? ఆయన ఎందుకు మాట్లాడలేదు?. ఏ స్పీకర్ అతడిని ఆపారు?. రాహుల్ గాంధీని మాట్లాడకుండా ఎవరు ఆపలేదు. ఆ గ్యాప్ ను ఆయన స్వయంగా సృష్టించుకున్నారు' అంటూ అమిత్ షా తెలిపారు. హోం మంత్రి వ్యాఖ్యలతో లోక్‌సభ వాతావరణం మరింత ఉత్కంఠభరితంగా మారింది.

# రైతుల కష్టాలను రాజకీయం చేయకు జగన్: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రైతుల పేరుతో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అబద్ధాల రాజకీయాలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. రైతుల కష్టాలపై రాజకీయాలు చేయవద్దంటూ జగన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. బుధవార అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. రైతుల కోసం పని చేయని వారు ఇప్పుడు విమర్శలా? జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు రైతులు గుర్తుకు రాలేదు కానీ.. ఇప్పుడు ఈ నాటకం ఎందుకు? అంటూ వైసీపీ అధినేతను మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. రైతన్నల పేరుతో రాజకీయ డ్రామాలు ఇక సాగవంటూ మాజీ సీఎం జగన్‌కు సూచించారు. రైతుల్ని మోసం చేసిన చరిత్ర మీదంటూ వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఆర్థిక ఉగ్రవాదానికి రాష్ట్రం బలి: మంత్రి సత్యకుమార్

ప్రజాహితం కోరే వారయితే అసెంబ్లీకి ఎందుకు రావడం లేదంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూటిగా ప్రశ్నించారు. పలు సంక్షేమ పథకాల కింద మీరు ఎగ్గొట్టిన చెల్లింపుల సంగతేమిటని జగన్‌ను ఈ సందర్భంగా నిలదీశారు. అమరావతిలో మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబును విమర్శించేంత సీన్ లేదని తెలుసుకోండంటూ జగన్‌కు సూచించారు. ప్రజారోగ్య రంగాన్ని మీరు చెరబెట్టింది వాస్తవం కాదా? అని అడిగారు. ఎన్టీఆర్ వైద్య సేవ, మందుల కొనుగోలు, పలు నిర్మాణ కార్యక్రమాలకు ఎందుకు బకాయిలు పెట్టారని ప్రశ్నించారు. వైఎస్ జగన్ ఆర్థిక ఉగ్రవాదానికి రాష్ట్రం బలైందని ఆవేదన వ్యక్తం చేశారు. పలు అంశాలపై ఈ సందర్భంగా జగన్‌రెడ్డిని మంత్రి సత్యకుమార్ యాదవ్ నిలదీశారు. మీరు ఘనులైతే ప్రజలు మీకు ఎందుకు రెండు పంగనామాలు పెట్టారంటూ వ్యంగ్యంగా వైసీపీ అధినేత జగన్‌ను ప్రశ్నించారు.

ఆ పాపం మిమ్మల్ని వదలదు: ధూళిపాళ్ల నరేంద్ర

కల్తీ నెయ్యి పాపం మిమ్మల్ని వదలదని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు టీడీపీ ఎమ్మెల్యే సంగం డైయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర హెచ్చరించారు. ఆ బురద తమకు అంటించే ప్రయత్నం మానాలంటూ వారికి హితవు పలికారు. కలియుగ దైవం అంశంలో తప్పు చేసినోళ్ళు మట్టిలో కలవడమేనని స్పష్టం చేశారు. హెరిటేజ్, సంగం డెయిరీలవి దశాబ్ధాల ప్రస్థానమని గుర్తు చేశారు. వాటి మీద దుష్ప్రచారం చేస్తే.. ఆకాశం మీద ఉమ్మినట్లేనని ఆయన పేర్కొన్నారు. ఒకే అబద్ధాన్ని అందరూ అన్ని వైపులా ప్రచారం చేయటంలో వైసీపీ వాళ్లు నిష్ణాతులున్నారు. అందుకే వైసీపీ బ్యాండ్ ఆఫ్ సైకోస్ టీమ్ అని అభివర్ణించారు. ఆ పార్టీలో ఒకరు, ఆ తర్వాత మరోకరు.. ఇలా ఐదుగురి తర్వాత అడిగిన ప్రశ్నే ఆరోసారి వైఎస్ జగన్ వచ్చి మళ్లీ అడుగుతాడన్నారు.

33 రోజులు తనను జైల్లో ఉంచి 200 మంది పోలీసులతో 30 రోజుల పాటు సంగం డెయిరీ మొత్తం జల్లెడ పట్టారని గుర్తు చేశారు. వైష్ణవి డెయిరీ అనుబంధం నాడు కనబడలేదా? అంటూ వైసీపీ అధినేతను ప్రశ్నించారు. వైష్ణవితో అనుబంధం ఏమిటో.. తన మీద కుట్రలు చేసి వైసీపీకి సహకరించిన సంగం డెయిరీ మాజీ చైర్మన్‌ను అడగాలంటూ జగన్‌కు ధూళిపాళ్ల నరేంద్ర సూచించారు.




## రెంటచింతలలోనే అధిక ఉష్ణోగ్రతలు ఎందుకు..?

**మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రెంటచింతల పరిసర ప్రాంతాలలో వేసవిలో 45 నుంచి 48 డిగ్రీలు నమోదు కావడం సర్వసాధారణం. ఈ ప్రాంతంలోని నల్ల రేగడి నేలలు వేడిని గ్రహించి ఉంటాయి. వర్షపాతం తక్కువగా నమోదు కావటం, రాతి గుట్టలు భూగర్భంలో సున్నపు రాతి పొరలు అధికంగా ఉండటం, అటవీ ప్రాంతం తక్కువగా ఉండి మైదానం ప్రాంతం ఎక్కువగా ఉండటంతో వేసవిలో వీచే వడగాలుల వలన ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతూ ఉంటాయి.

క్రైమ్ కౌంటర్ ప్రకాశం

గురువారం 12 మార్చి 2026

## అసాంఘిక కార్యకలాపాలపై మార్కాపురం జిల్లా పోలీసుల ఉక్కుపాదం: అర్ధవీడు పి.ఎస్. పరిధిలో పేకాట స్థావరం గుర్తింపు, ఆరుగురిపై కేసు నమోదు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...** అర్ధవీడు గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా మార్కాపురం జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతోంది. ఇందులో భాగంగా అర్ధవీడు మండల పరిధిలోని యాచవరం గ్రామ శివార్లలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో అర్ధవీడు ఎస్.ఐ. మరియు వారి సిబ్బంది మెరుపు దాడి నిర్వహించారు. పోలీసుల రాకను గమనించి పారిపోయే ప్రయత్నం చేసిన ఆరుగురు (6) నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుండి జూదానికి ఉపయోగిస్తున్న రూ. 27,000/- నగదును మరియు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరిస్తూ.. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, జూదం వంటి వ్యసనాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు.....

## ఆత్మీయ విందు కార్యక్రమం



**ఒంగోల్ క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు నివాసంలో ఏర్పాటు ఆత్మీయ విందు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శమాగుంట శ్రీనివాసులు రెడ్డి , సహచర పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అక్రమాలు..

GOVERNMENT OF ANDHRA PRADESH ANTI-CORRUPTION BUREAU HONESTY OBJECTIVITY SINCERITY

ANTI-CORRUPTION BUREAU

**అమరావతి, మార్చి 11 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని టౌన్ ప్లానింగ్ విభాగాల్లో రెండో రోజు ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. నిన్న(మార్చి 10న) మొత్తం 13 జిల్లాల్లోని మున్సిపల్ కార్పొరేషన్ల టౌన్ ప్లానింగ్ విభాగాల్లో ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాలు ఈరోజు కూడా కొనసాగుతున్నాయి. లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ , బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ , వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ రిజిస్టర్లు సరిగ్గా మెయింటైన్ చేయడం లేదని అధికారులు గుర్తించారు. కొన్ని ప్రాంతాల్లో బిల్డింగ్ ప్లాన్లను ఎలాంటి కారణాలు చూపకుండా హోల్డ్ చేశారని, మరికొన్ని చోట్ల ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు జరిగినట్లు ఏసీబీ అధికారుల సోదాల్లో బయటపడింది. బిల్డింగ్ ప్లాన్ ఆమోదాల్లో అక్రమాలు, లంచాల ఆరోపణలపై ఈ సోదాలు జరుగుతున్నాయి. నేడు(బుధవారం) నిర్మాణాలు జరుగుతున్న, జరిగిన ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనల ప్రకారం అనుమతులు ఇచ్చారా? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? అనేది ఆధారాలతో పరిశీలించనున్నారు ఏసీబీ అధికారులు. నిన్న గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, అనంతపురం తదితర జిల్లాల్లో సోదాలు జరిపిన ఏసీబీ బృందాలు.. ఫైల్స్, హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

## పాఠశాల సొగసు చూడ తరమా!

### విద్యాశాఖమంత్రి నారా లోకేష్ స్పందించాలి..






**క్రైం కౌంటర్ ప్రతినిధి. టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** పట్టణంలోని బ్రాహ్మణ పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 23 మంది విద్యార్థులు ఉన్నారు. ఇద్దరూ ఉపాధ్యాయులు విధులను నిర్వహిస్తున్నారు. స్లాబు పెచ్చులు ఊడి ఇనుప చువ్వలు బయటపడి దర్శనిస్తున్నాయి. ఇటీవల వరండాలో పెద్ద స్లాబ్ పెచ్చు ఊడి కింద పడింది. ఆదివారం సెలవు దినం కావడంతో విద్యార్థులు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాదాలు జరిగిన తర్వాత అధికారులు చింతించినా ప్రయోజనం ఉండదు. ఆస్తి, ప్రాణ నష్టశీ జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించవలసివస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల భవనానికి మరమ్మత్తు లను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## వైసీపీ ఎంపీపై హైకోర్టు ఫైర్

**అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో పరిశ్రమలకు భూములు కేటాయింపులు రద్దు చేయాలని కోరుతూ వైసీపీ నేత, తిరుపతి ఎంపీ గురుమూర్తి వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు ధర్మాసనం మండిపడింది. ఈ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాదికి హైకోర్టు పలు ప్రశ్నలు సంధించింది. ప్రోత్సాహకాలు ఇవ్వకుంటే పెట్టుబడులు పెట్టేందుకు ఎవరు వస్తారని ప్రశ్నించింది. అలాగే ప్రపంచ దేశాలు, పక్క రాష్ట్రాలు పోటీని తట్టుకొని పెట్టుబడులు రాబట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కదా అంటూ సమర్థించింది.పోటీ ప్రపంచంలో మార్కెట్ ధరకు భూములు ఇస్తామంటే కంపెనీలు దండం పెట్టి వెళ్లిపోతాయని హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఐటీ, పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు పాలసీలను రూపొందించి ఉండవచ్చని తెలిపింది. ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డుకునేందుకు తాము ఇక్కడ లేమని ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో అధిక శాతం మంది తెలుగువారే ఉన్నారని హైకోర్టు గుర్తు చేసింది. అలాగే రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వివరించింది. దీని వలన కలిగే విస్తృత ప్రయోజనాలు భవిష్యత్తులో చూడవచ్చని పేర్కొంది. వేలంలో కంపెనీలకు భూములు కేటాయించడం వలన ఆశించిన ఫలితాలు రాకపోవచ్చని ఏపీ హైకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వ పాలసీ వలన పెట్టుబడులు పెట్టలేక పోయామని ఏ కంపెనీ అయిన కోర్టు ముందుకు వచ్చిందా? అని పిటిషనర్ తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ పాలసీని సవాల్ చేస్తూ రాజకీయ నాయకుడు కోర్టును ఆశ్రయించారని తెలిపింది. ప్రభుత్వ విధాన పరమైన విషయాల్లో కోర్టులు జోక్యం చేసుకోవని తెలిపింది. ప్రచారం కోసమో.. మరే ఇతర కారణాలతో ఒకే అంశంపై ప్రజాహిత్యవ్యాజ్యాలు వేస్తున్నారని పేర్కొంది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించింది.



## విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీయాలి!

### పాఠశాలల ఆర్జేడీ లింగేశ్వర రెడ్డి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పదో తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదని, చదివిన విషయాలను ఆత్మవిశ్వాసంతో పరీక్షలలో రాయాలని పాఠశాలల ఆర్జేడీ బి. లింగేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థినీలతో మాట్లాడారు. త్వరలో జరగనున్న టెన్త్ పరీక్షలపై విద్యార్థులు టెన్షన్ పడొద్దని, ధైర్యంగా ఉండి పరీక్షలు రాయాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు చెప్పే సూచనలు, సలహాలు తప్పక పాటించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆర్జేడీ వెంట ఎంఈఓ కె. సుబ్బారెడ్డి, కెజీబివీ ప్రత్యేకాధికారి స్వాతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రయోజకులు కావడానికి టెన్త్ తొలిమెట్టు...

విద్యార్థులు ప్రయోజకులు కావాలంటే పదవ తరగతి ఉత్తీర్ణత తొలిమెట్టని ఆర్జేడీ లింగేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను భయపడకుండా రాసి మంచి మార్కులు సాధించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు పదవ తరగతి తర్వాత ఏ కోర్సులు చేస్తే ఏ ఏ ప్రయోజనాలుంటాయి అనే విషయాలను తెలియజేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని పెట్టుకొని చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా సామాగ్రి, హాల్ టిక్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె సుబ్బారెడ్డి, హెచ్ఎం ఎం. నరసింహ మూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు రమణయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సిబ్బంది, సీఆర్ఎంటీ ఎం.వి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీయాలి...

విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీయాలని ఆర్జేడీ లింగేశ్వర రెడ్డి అన్నారు. పట్టణంలోని అమలనాధునివారిపాలెం ఆదర్శ పాఠశాలలో జీ - ఎఫ్ఎల్ఎన్ 75 రోజులు కార్యక్రమాలను బుధవారం ఆయన పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. జూదూ పిఠారా, జీ ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్ ను ఉపయోగించి విద్యార్థులకు సులభంగా అర్ధమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె. సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఉప ప్రధానా,,,,ఎవరు చెప్పినారు సామీ,,,వైఎస్ జగన్



**మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చంద్రబాబు ఉప ప్రధాని అవుతారనే ప్రచారం పై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. బుధవారం రోజున వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ విలేకరి ఈ అంశాన్ని ప్రస్తావించారు. చంద్రబాబు దేశ రాజకీయాల్లోకి వెళ్తారు.. ఉప ప్రధాని అవుతారనే ప్రచారం జరుగుతోందని.. దీనిపై మీరేమంటారంటూ వైఎస్ జగన్‌ను ప్రశ్నించారు. అయితే దీనికి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు జగన్." చంద్రబాబు ఉప ప్రధానా? ఎవరు చెప్పినారు సామీ.. గొప్ప సంగతే ఇది. చంద్రబాబును ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలే బరాయించలేకున్నారు.. ఉప ప్రధానిగా దేశ ప్రజలు ఏం బరాయిస్తారంటూ" వైఎస్ జగన్ సెటైర్లు వేశారు. 16 రోజుల ఏపీ అసెంబ్లీ సమావేశాలలో చంద్రబాబు.. తన తనయుడు లోకేష్‌ను జాకీలు పెట్టి ఎత్తుతాడని.. కొడుకు తండ్రికి జాకీలు పెట్టి ఎత్తుతాడని.. వీరిద్దరినీ పవన్ కళ్యాణ్ జాకీలు పెట్టి ఎత్తటం తప్ప.. ప్రజలకు ఒరిగింది సున్నా అంటూ వైఎస్ జగన్ విమర్శించారు. మరోవైపు చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఇటీవలే వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఉగాది తర్వాత నారా లోకేష్ ఏపీ సీఎంగా బాధ్యతలు తీసుకుంటారంటూ పేర్ని నాని ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై పవన్ కళ్యాణ్, చంద్రబాబు మధ్య ఇప్పటికే మాటలు జరిగాయని పేర్ని నాని అన్నారు. చంద్రబాబు జాతీయ రాజకీయాల్లోకి వెళ్తే పవన్ కళ్యాణ్‌ను సీఎం చేయాలని వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు డిమాండ్ చేశారు. అలా కాకుండా నారా లోకేష్‌ను సీఎం చేస్తామంటే కాపులు ఊరుకోరని అన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ వైపు నుంచి ఈ ప్రచారంపై స్పష్టత లేదు. చంద్రబాబుకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని.. ఆయన జాతీయ రాజకీయాల్లోకి వెళ్లరని సోషల్ మీడియాలో టీడీపీ కార్యకర్తలు కామెంట్లు పెడుతున్నారు.

# కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు కన్నుమూత



మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్): కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు.. అక్కడ చికిత్స పొందుతూ ఇవాళ తుదిశ్వాస విడిచారు. కావూరి మరణంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ నేతలు సంతాపాన్ని తెలియజేశారు. 'సీనియర్ రాజకీయ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు గారి మృతి అత్యంత బాధాకరం. మచిలీపట్నం, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి 5 సార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు గారి మరణం తీరనిలోటు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరి గారిది ప్రత్యేక ముద్ర. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. సాంబశివరావు గారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను' అంటూ చంద్రబాబు సంతపాన్ని తెలిపారు. 'కేంద్ర మాజీమంత్రి, రాజకీయ కురువృద్ధులు, మా బంధువు కావూరి సాంబశివరావు గారి మృతి పట్ల నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్ర మంత్రిగా పనిచేసి రాష్ట్ర ప్రగతి కోసం ఎనలేని కృషి చేశారు. తన నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారు. కావూరి గారి సేవలు చిరస్మరణీయం. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నాను' అంటూ ఏపీ మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.

కావూరి సాంబశివరావు 1943 అక్టోబర్ 1వ తేదీన జన్మించారు.. వరంగల్ ఎన్ఐటీలో ఇంజినీరింగ్ చేశారు. అటు వ్యాపార రంగంలో ఇటు రాజకీయాల్లో రాణించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కావూరి ఐదుసార్లు ఎంపీగా గెలిచారు.. 1984, 1989, 1998లో మచిలీపట్నం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసి ఎంపీగా విజయం సాధించారు. 2004, 2009 ఎన్నికల్లో ఆయన ఏలూరు నుంచి ఎంపీగా పోటీచేసి గెలిచారు. అంతేకాదు 2013లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో కేంద్ర జౌళి శాఖ మంత్రిగా పని చేశారు.

2014లో ఆంధ్రప్రదేశ్ విభజనకు నిరసనగా కావూరి సాంబశివరావు కేంద్రమంత్రి పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కొంతకాలం తర్వాత బీజేపీలో చేరారు. వృద్ధాప్యం, అనారోగ్య కారణాలతో ఆయన రాజకీయాల్లో అంత యాక్టివ్‌గా లేరు. కావూరి సాంబశివరావుకు ముగ్గురు సంతానం.. ఒక కొడుకు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ కావూరి సాంబశివరావు కుమార్తె తనయుడు.

# కావూరి సాంబశివరావు మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం

అమరావతి, హైదరాబాద్, మార్చి 11 తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కావూరి సాంబశివరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు నేతలు కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. మచిలీపట్నం, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు మరణం తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర అని కొనియాడారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు.

కావూరి.. ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారు: కిషన్‌రెడ్డి

కావూరి సాంబశివరావు మృతి పట్ల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కేంద్రమంత్రి, బీజేపీ నేత కావూరి సాంబశివరావు అనారోగ్యంతో కన్నుమూశారని తెలిసి విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఐదుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా వారు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. రాజకీయంలో వారికున్న సుదీర్ఘ అనుభవంతో.. ప్రజాసమస్యలపై పార్లమెంటు లోపలా, బయటా తన గళాన్ని వినిపించారని ప్రశంసించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

రాష్ట్ర ప్రగతి కోసం కావూరి ఎనలేని కృషి చేశారు: మంత్రి నారా లోకేశ్

కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కేంద్ర మాజీమంత్రి, రాజకీయ కురువృద్ధులు, మా బంధువు కావూరి సాంబశివరావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసి రాష్ట్ర ప్రగతి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తన నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. కావూరి




సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

కావూరి.. ప్రజాసేవ కోసం తన జీవితాన్ని అంకితం చేశారు: శ్రీనివాస వర్మ

కావూరి సాంబశివరావు మరణం పట్ల కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజాసేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధీశాలి కావూరి అని కొనియాడారు. పార్లమెంటులో ప్రజా సమస్యలపై నిరంతరం గళం వినిపించిన గొప్ప నాయకుడు కావూరి అని ప్రశంసించారు. ఆయన మరణం తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు, ముఖ్యంగా బీజేపీ కుటుంబానికి తీరని లోటని భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.

కావూరి మరణం అత్యంత బాధాకరం: పనబాక లక్ష్మి

కావూరి సాంబశివరావు మృతికి మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం అత్యంత బాధాకరమని అన్నారు. కావూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పనబాక లక్ష్మి పేర్కొన్నారు.

రాజకీయ, వ్యాపార రంగాల్లో కావూరిది ప్రత్యేక ముద్ర: లగడపాటి రాజగోపాల్

కావూరి సాంబశివరావు మృతి పట్ల మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు కావూరి అని కొనియాడారు. మచిలీపట్నం, ఏలూరు నుంచి 5 సార్లు ఎంపీగా గెలిచిన నిబద్ధత గల నేతను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని లగడపాటి రాజగోపాల్ తెలిపారు.

# పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి

**మార్చి నెలాఖరుకు డయాఫ్రంవాల్ సిద్ధం**

**ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ స్థలిలో వైబ్రోకాంపాక్షన్ పనులు పూర్తి: నిమ్మల**



అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్): సీడబ్ల్యూసీ, విదేశీ నిపుణుల సూచనలతో నాణ్యతలో రాజీ లేకుండా పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టు పనులను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రంవాల్ నిర్మాణం, గ్యాప్ 1, గ్యాప్ 2, ఎర్త్‌కం రాక్‌ఫిల్ డ్యాం ప్రాంతాలను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిని ఈఎన్‌సీ ఎన్.నరసింహమూర్తి మంత్రికి వివరించారు. ప్రాజెక్టు కార్యాలయంలో జలవనరుల శాఖ, ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఆధునిక దేవాలయం. దీనిని పూర్తిచేసి ఉత్తరాంధ్ర, రాయలసీమకు సాగు, తాగునీరు అందించి కరువు రహిత రాష్ట్రంగా చేయడమే చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. పోలవరం, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం తో ధ్వంసమైన డయాఫ్రంవాల్‌ని సరిచేస్తే సరిపోతుందని నిపుణులు చెప్పినా... నాణ్యత, ప్రజా భద్రత విషయంలో రాజీ పడకూడదనే కొత్త డయాఫ్రంవాల్ నిర్మించాం. సీడబ్ల్యూసీ డిజైన్ల ప్రకారం అంతర్జాతీయ నిపుణుల కమిటీ సూచనల మేరకు ప్రమాణాలు పాటిస్తూ ప్రాజెక్టు అథార్టీ పర్యవేక్షణలో పనులు చేస్తున్నాం. కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణం 1,372 మీటర్లకు గాను 1,300 మీటర్ల వరకూ పనులు పూర్తయ్యాయి. ఈ నెలాఖరుకు నిర్మాణం పూర్తవుతుంది..' అని పేర్కొన్నారు. సమావేశంలో జలవనరుల శాఖ గౌరవ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం గ్యాప్–1 డిజైన్లకు సీడబ్ల్యూసీ ఆమోదం

పోలవరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన గ్యాప్–1 డిజైన్లకు కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) ఆమోదం తెలిపింది. కాగా, చింతలపూడి ఎత్తిపోతల పథకం పనుల్లో కదలిక వచ్చింది. ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా రామకోటేశ్వరరావును నియమిస్తూ మంగళవారం జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఉత్తర్వులిచ్చారు.

# త్వరలో ఇరాన్‌తో యుద్ధం ముగిస్తాం: ట్రంప్




వాషింగ్టన్, మార్చి 11: ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యద్ధం భీకరంగా సాగుతున్న వేళ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఇరాన్‌తో యుద్ధం ముగియవచ్చన్నారు. అమెరికా దళాలు ఇప్పటికే టెహ్రాన్ సైనిక సామర్థ్యాలపై భారీ నష్టాన్ని కలిగించాయని చెప్పారు. యుద్ధం జరుగుతుందని పేర్కొన్నారు. అనుకున్న సమయం కంటే చాలా ముందున్నామన్నారు.ఆరు వారాల్లో అనుకున్నదాని కంటే అధిక నష్టాన్ని కలిగించామని చెప్పారు. ఇప్పటికే ఇరాన్‌లోని అన్ని లక్ష్యాలనూ ఛేదించామని తెలిపారు. ఇరాన్ వద్ద ఇంకేమీ మిగల్లేదని వెల్లడించారు. తాను ఎప్పుడనుకుంటే అప్పుడు ఈ యుద్ధం ఆగుతుందని ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు. బుధవారం ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తాం: సంధ్యారాణి



అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్): సీఎం చంద్రబాబు అంగన్వాడీల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్నారు. వాళ్లకు జీతాలు పెంచాలనే ఆలోచన మాకూ ఉంది. అయితే రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఆ దృష్ట్యా ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలి' అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కోరారు. మంగళవారం ఆమె అంగన్వాడీ సంఘాల నేతలతో అమరావతి సచివాలయంలో చర్చలు జరిపారు. అంగన్వాడీల సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. అంగన్వాడీలు పేర్కొన్న 10 సమస్యల్లో తొమ్మిదింటిని ఇప్పటికే పరిష్కరించామంటూ ఆమె వివరించారు. చర్చల అనంతరం అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ మీడియాతో మాట్లాడారు. 'ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచీ వేతనాల పెంపు కోసం ఎదురు చూస్తున్నాం. ఇప్పటికైనా సీఎం చంద్రబాబుతో మాట్లాడి ఉగాదిలోపు వేతనాలు పెంపుపై ప్రకటన చేయాలి. లేని పక్షంలో ఉగాది తర్వాత దశల వారీగా ఆందోళనలు చేపడతాం' అని సుబ్బరావమ్మ స్పష్టం చేశారు.


# బీచ్‌శాండ్ మైనింగ్‌లో భారీగా అనుబంధ పరిశ్రమలు



అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):: రాష్ట్రంలో బీచ్‌శాండ్ నుంచి వచ్చే ఖనిజాల ప్రాసెసింగ్‌తో పాటు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇందుకోసం టైటానియం స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్‌ను ఏర్పాటు చే యాలని నిర్ణయించింది. మూడు చోట్ల ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఈ అనుబంధ పరిశ్రమలతో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందనే అంచనా కూడా ఉంది. ఇప్పటికే బీచ్‌శాండ్ మైనింగ్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం అది కోర్టు వివాదాల్లో ఉంది. అయితే మైనింగ్ మొదలయ్యాక, బీచ్‌శాండ్ మినరల్స్ నుంచి సేకరించే అనుబంధ ఖనిజాలను ప్రాసెస్‌చేసి విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు వీలుగా టైటానియం స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ పనిచే సేలా త్వరలో విధివిధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గనుల శాఖను ఆదేశించారు. ఈ నేప?థ్యంలో మంగళ వారం బీచ్‌శాండ్ అనుబంధ రంగాల పరిశ్రమలు, అవకాశాలపై పరిశీలన చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గనులశాఖపై సమీక్ష నిర్వహించారు. ఆ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ముఖ్య కార్యద ర్శి ముఖేష్‌కుమార్ మీనా, ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. టైటానిక్ స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ద్వారా వచ్చే పదేళ్లలో 50 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, ఈ రంగంలో 40వేలఉద్యోగాలు లభిస్తాయని ముఖ్య కార్యదర్శి ప్రజెంటేషన్‌లో వివరించారు. బీచ్‌శాండ్ మినరల్స్ మైనింగ్ సందర్భంగా ఇతర ఖనిజాలను ప్రాసెస్ చేయడానికి అనేక అనుబంధ పరిశ్రమలు, క్లస్టర్స్ వస్తాయని అధికారులు నివేదించారు. శ్రీకాకుళం జిల్లాలో టైటానియం పార్కు, అనకాపల్లి జిల్లాలో రేర్‌ఎర్త్ మినరల్స్ కారిడార్, మచిలీపట్నంలో ఇంటిగ్రేటెడ్ టైటానియం, రేర్‌ఎర్త్ మినరల్ కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

క్రైం కౌంటర్ కృష్ణా

# లుగు రాజకీయ ప్రముఖుల గురించి ఒక్కపదంలో,,, కవిత చెప్పిన సమాధానం సోషల్ మీడియాలో వైరల్



**మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు భౌగోళికంగా వేరైనప్పటికీ.. రాజకీయాల పరంగా మాత్రం కాదనే చెప్పాలి. ఒక రాష్ట్ర రాజకీయాలపై మరో రాష్ట్రం రాజకీయం అంతో ఇంతో ప్రభావితం చూపుతూనే ఉంటుంది. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి చెందిన రాజకీయ నేతలపై, పొరుగు రాష్ట్రాలకు చెందిన నేతల అభిప్రాయాలు ఎలా ఉన్నాయి.. వారు ఏమన్నుకుంటున్నారనే ఆసక్తి ప్రజలలో ఉండటం సహజమే. ఈ క్రమంలోనే తెలుగు రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులకు సంబంధించి తన అభిప్రాయాన్ని కుండబద్ధలు కొట్టినట్లు చెప్పారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత . తండ్రి కేసీఆర్ గురించి, ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం వైఎస్ జగన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇలా పలువురు నాయకుల గురించి తన అభిప్రాయాన్ని వన్ వర్డ్ అంటే ఒకే పదంలో చెప్పేశారు. ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. యాంకర్ అడిగిన ప్రశ్నకు కల్వకుంట్ల కవిత చెప్పిన సమాధానాల ప్రకారం.. కేసీఆర్ – గొప్ప ఉద్యమ నాయకుడు, రేవంత్ రెడ్డి – ఫ్లాప్ సీఎం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి – గుడ్ లీడర్, వైఎస్ జగన్ – గట్టి లీడర్, వైఎస్ షర్మిల – ఏపీకి సీఎం కావాలని కోరుకుంటున్నా.. బండి సంజయ్ – అన్నను గెలవనివ్వరు, ఏమీ చేయనివ్వరు .. ధర్మపురి అరవింద్– అబద్ధానికి ప్రతిరూపం, ఈటెల రాజేందర్ – గట్టి ఫైటర్, నారా చంద్రబాబు నాయుడు – ఈ వయసులో అద్భుతమైన పట్టుదలతో మళ్లీ సీఎం అయ్యేవరకూ కొట్లాడారు గ్రేట్, నారా లోకేష్ – నేర్చుకుంటున్నాడు నా లెక్కన, పవన్ కళ్యాణ్ – నాన్ సీరియస్ పర్సన్, కల్వకుంట్ల కవిత – ఫ్యూచర్ సీఎం ఆఫ్ తెలంగాణ.. అంటూ బదులిచ్చారు కవిత. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే బీఆర్ఎస్ పార్టీకి, టీడీపీకి మధ్య సంబంధాలు అంతంతమాత్రమే అనే సంగతి తెలిసిందే. చంద్రబాబు నాయుడుపై బీఆర్ఎస్ నాయకులు గతంలో తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కూడా చంద్రబాబుపై విమర్శలు చేసేవారు. ఇప్పటికీ అదే ధోరణి కొనసాగుతోంది. అయితే కల్వకుంట్ల కవిత మాత్రం నారా చంద్రబాబు నాయుడు పోరాడిన తీరును మెచ్చుకోవటం విశేషం. అలాగే వైఎస్ జగన్‌ను గట్టి లీడర్ అంటూ అభినందించారు కవిత. చంద్రబాబుతో పోలిస్తే, కేసీఆర్ కుటుంబానికి వైఎస్ జగన్‌తో కాస్త సాన్నిహిత్యం ఎక్కువనే చెప్పాలి. ఈ లెక్కన జగన్‌ను ప్రశంసించడం కంటే చంద్రబాబును మెచ్చుకోవటం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

## స్థానికంగానే జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 14న పిఠాపురంలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్రస్థాయి వేడుకలు రద్దయ్యాయి. ఎండల తీవ్రత దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని రద్దుచేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్.. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా, నగర, మండల స్థాయిల్లో ఎక్కడిక్కడ నిర్వహించుకోవాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. మార్చి 14వ తేదీ జనసైనికులు, వీర మహిళలు, జనసేన నాయకులకు పండగ లాంటి రోజని, ఈ దఫా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను జిల్లా, నగర, మండల స్థాయిల్లో ఘనంగా నిర్వహించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపాలని పవన్ పిలుపునిచ్చారు. ఆ రోజున రక్తదాన శిబిరాలు, అన్నదానం, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు చేపట్టాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. వాస్తవానికి ఈ ఏడాది పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్రస్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే నివేదిక ఆధారంగా ఆ కార్యక్రమంలో మార్పులు చేశారు.

17 వరకూ జనసేన సభ్యత్వ నమోదు

ఫిబ్రవరి 26న మొదలైన జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోందని ఆ పార్టీ ప్రకటించింది. ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల్లోనూ




సభ్యత్వ నమోదు జరుగుతోందని పేర్కొంది. ప్రవాస భారతీయులు సైతం ఆన్‌లైన్ ద్వారా సభ్యత్వం తీసుకొంటున్నారని తెలిపింది. ఈ క్రమంలో సభ్యత్వ నమోదు గడువును ఈ నెల 17 వరకూ పొడిగించాలని నిర్ణయించినట్టు తెలిపింది. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10వ తేదీతో ఈ కార్యక్రమం ముగిసింది. అయితే గడువు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు, ఎమ్మెల్యేల అభ్యర్థన మేరకు ఈ కార్యక్రమాన్ని మరో ఏడు రోజులపాటు పొడిగించాలని పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిర్ణయించారని వెల్లడించింది.


## ఉగాదికి 2.50 లక్షల ఇళ్లు, కరెంట్ ఛార్జీల తగ్గింపు..



**అమరావతి, మార్చి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు రెండు శుభవార్తలు చెప్పారు. అమరావతిలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో కీలక ప్రకటన చేశారు. కలెక్టర్లు ఇకపై క్షేత్రస్థాయిలో పర్యటించాలని.. సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని దిశా నిర్దేశం చేశారు. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ సహా పథకాలను అమలు చేస్తూ.. పాలనలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామన్నారు చంద్రబాబు. 2047 స్వర్ణాంధ్ర విజన్ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు చంద్రబాబు శుభవార్త చెప్పారు. ఉగాది కానుకగారాష్ట్రంలో మొత్తం 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం అందించాలని.. జూన్‌లో మరికొందరికి ఇళ్లు అందజేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ట్రూఅప్ పేరిట ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని.. కూటమి ప్రభుత్వం మాత్రం ట్రూడౌన్ చేసిందన్నారు. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తామని చెప్పారు సీఎం. రాష్ట్రంలో 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ఉగాదికి దివ్యాంగులకు ఉచిత బస్సు ఇంద్రధనస్సు పేరుతో సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ నెల 13న అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల అకౌంట్‌లలో డబ్బులు జమ చేస్తామన్నారు చంద్రబాబు. కేంద్రం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కలిపి ఇస్తామన్నారు. వచ్చే ఏడాది నాటికి రాష్ట్రంలో భూ వివాదాలు ఉండకూడదన్నారు చంద్రబాబు. రెవెన్యూ అధికారులు ఆ దిశగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలే లక్ష్యమన్నారు ముఖ్యమంత్రి. ఏడాదిలో లక్షా 15వేలమంది పారిశ్రామిక వేత్తల్ని తయారు చేశామని.. ఈ నెల 8న నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమ వేదికపై లక్షమంది పారిశ్రామివేత్తల్ని తయారు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రతి వెయ్యిమందికి ఒక స్టార్టప్ రావాలన్నాలరు. రాష్ట్రంలో సాగునీటికి ఇబ్బందులు లేవని.. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నట్లు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టును ఈ జులై నాటికి పూర్తి చేసి నీటిని అందిస్తామని ప్రకటించారు. 2027లో పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాజెక్టులు ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేస్తామని ప్రకటించారు చంద్రబాబు. జిల్లా కలెక్టర్లు, సీనియర్ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు చంద్రబాబు. జిల్లా కలెక్టర్లు 8 రోజులు, సీనియర్ సెక్రటరీలు 4 రోజుల పాటు ఫీల్డ్ విజిట్లు చేయాలన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో అధికారుల్ని అప్రమత్తం చేయాలన్నారు. కేంద్రం జలవజీవన్ మిషన్ పథకం కాలపరిమితిని పొడిగించిందని.. వచ్చే రెండేళ్లలో జలజీవన్ మిషన్ పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి అందించాలని సూచించారు. అలాగే పైప్‌లైన్ల కోసం రోడ్లు తవ్వి.. దాన్ని అలాగే వదిలేస్తున్నారని.. ఇది సరికాదన్నారు చంద్రబాబు.

## నిబంధనల మార్పునకు ఎవరైనా ఒత్తిడి చేశారా?

**తిరుపతి(టీటీడీ), మార్చి 11** కల్తీ నెయ్యి వ్యవహారంలో నిబంధనల మార్పునకు సంబంధించిన అంశాలపై ఏకసభ్య కమిషన్ దినేష్ కుమార్ దృష్టి సారించారు. సిట్ సమర్పించిన నివేదికను ఆయన పరిశీలిస్తున్నారు. న్యాయస్థానానికి సిట్ సమర్పించిన చార్జిషీటుతో పాటు ప్రొక్యూర్‌మెంట్ విభాగం అధికారులు, టెండర్లు పిలిచే సమయంలో సంస్థల సామర్థ్యాన్ని పరిశీలించిన డెయిరీ నిపుణులు, ప్లాంట్లను పరిశీలించిన సభ్యుల స్టేట్‌మెంట్ వివరాలు పరిశీలిస్తున్నారు. నిబంధనల మార్పునకు అధికారులు, ఇతరులు ఎవరైనా ఒత్తిడి తీసుకువచ్చారా అనే విషయాలను ఆ స్టేట్‌మెంట్లలో పరిశీలిస్తున్నారు.





**ఏలూరు జిల్లా ముదినేపల్లి::::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** రాజధాని అమరావతి రైతుల భాగస్వామ్యం డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి పిలుపుతో కదలిన అమరావతి రైతులు అమరావతి కి జీవం పోద్దాం అనేకార్యక్రమం లో భాగంగా రాజధాని అమరావతి రైతులు 116రూపాయలు చొప్పున అమరావతి నిర్మాణానికి భాగస్వాములమవుతామని డాక్టర్ మనోజ్ కి తెలియపర్చగా అమరావతి లోని రైతులని కలసి వారి తో కలసి సీ.అర్.డీ.ఏ. ఖాతాకి స్కానర్ క్యూ.అర్.కోడ్ కి 116 రూపాయలు చొప్పున ప్రభుత్వ ఖాతాలో కి జమ చేసిన రైతులందరి పాదాలు కడిగి,దుస్సాలువాలతో రైతులకి సన్మానం చేశారు ఈ కార్యక్రమం విజయవంతం చేసిన అమరావతి రైతులకి అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తరపున డాక్టర్ మనోజ్ ధన్యవాదాలు తెలియజేశారు




**ఏలూరు జిల్లా ముదినేపల్లి::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** మరొక కుటుంబానికి మెహిరా సేవతో ఆసరాగా నిలబడిన మేము సైతం టీం లీడర్ మొవ్వ ఫణింద్ర ముదినేపల్లి మండలం పేయ్యేరు లో గత రెండు సంవత్సరాల కిందట ప్రత్తిపాటి నాంచారయ్య కుమారుడు సురేష్ ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురికాగా నాటినుండి నేటి వరకు భాదిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఎవిధమైన సహాయం గాని,వికలాంగుల ఫింక్షన్ కానీ రాక కుటుంబ పోషణ కరువగుట చేత ఈ విషయం మేము సైతం టీం లీడర్ మొవ్వ పణింద్ర కి తెలిసి ఎన్.హెచ్.అర్.సీ. లో విధులు నిర్వహిస్తున్న గూడపాటి భాను ప్రసాద్ కి తెలియచేయగా వారు వెంటనే స్పందించి 3 వ వ్యక్తిగా ప్రత్తిపాటి సురేష్ కుటుంబానికి ప్రభత్వం ద్వారా ఆర్థికంగాగాని,ఫింక్షన్ వచ్చేవరకు తన మనుమరాలు పాశర్ల మేహారా పేరున నిత్యావసర సరుకులు అందిస్తామని మేము సైతం టీం లీడర్ మొవ్వా ఫణింద్రకి తెలియజేసి నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమం లో బందేలవిజయసాగర్,పాగోలు విజయ్,ఎర్రంశెట్టి శివ కోటే ప్రవీణ్,దాసరి ప్రకాష్,కన్నా తదితరులు పాల్గొన్నారు. భాదితుడైన ప్రత్తిపాటి సురేష్ మేము సైతం టీం మొవ్వ ఫణింద్రకు,గూడపాటి భానుప్రసాద్,పాశర్ల మీహిరాలకు ధన్యవాదాలు తెలియచేసారు

## యూహెచ్‌ఎస్‌లో సేవలందించలేం




**విజయవాడ, మార్చి 11** ఎన్టీఆర్ వైద్యసేవ నెట్‌వర్క్ హాస్పిటల్స్ బకాయిలు చెల్లించకుండా, ప్యాకేజీల రేట్లు పెంచకుండా యూనివర్సల్ హెల్త్ స్కీం(యూహెచ్ఎస్)లో భాగస్వామ్యమవడానికి, సేవలందించడానికి సిద్ధంగా లేమని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్(ఆషా) స్పష్టం చేసింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతూ, అనేక నెలలుగా వివిధ రూపాల్లో ప్రభుత్వానికి తమ ఆవేదనను వినిపిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకపోయిం ఆషా కార్యవర్గం ఆవేదన వ్యక్తం చేసింది. ఆషా రాష్ట్ర కార్యవర్గం విజయవాడలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఆషా అధ్యక్షుడు డాక్టర్ కె.విజయకుమార్ మాట్లాడారు. 'పాత బకాయిలను ఎప్పుడు, ఎలా తీరుస్తారో చెప్పకుండా యూనివర్సల్ హెల్త్ స్కీం(యూహెచ్‌సీ)ను ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధమవడంపై సరికాదు. యూహెచ్‌సీని ఎలా రూపొందించారో మాకు తెలియదు. యూహెచ్‌సీ రూపకల్పనలో శాస్త్రీయత లోపించింది. ఆచరణకు సాధ్యంకాని విధానంలో యూహెచ్‌సీ రూపకల్పన జరిగిందని ఆరోపించారు. ఇలాంటి ప్రతిష్ఠాత్మకమైన పథకాన్ని రూపొందించేటప్పుడు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా విధానాలను రూపొందించాల్సి ఉంటుంది. ఇంత ఆర్థిక ఇబ్బందులు, నష్టాల్లో ఓటీఎ?సకు ఎందుకు అంగీకరిస్తున్నారని చాలామంది అడుగుతున్నారు. చచ్చినోడి పెళ్లికి వచ్చిందే కట్నమన్న సామెతే ఈ ప్రశ్నకు సమాధానం' అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆషా కార్యదర్శి డాక్టర్ అవినాశ్, కార్యవర్గ సభ్యులు నాగమల్లేశ్వరరావు, గిరి, నారాయణరావు తదదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ కౌంటర్ సినిమా


గురువారం 12 మార్చి 2026



# సీనియర్ హీరోయిన్ కామెంట్స్..

ప్రముఖ నటి జయసుధ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. చాలా సంవత్సరాలుగా సినీరంగంలో కథానాయికగా, సహాయ నటిగా రాణిస్తుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన సుదీర్ఘ సినీ ప్రస్థానం, వ్యక్తిగత అనుభవాలపై అనేక ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన కెరీర్ మొదటి రోజుల్లో ఆర్థిక నిర్వహణ, వివిధ దర్శకులతో పని చేసిన అనుభవాలు, అలాగే అగ్ర నటీమణులు శ్రీదేవి, జయప్రదలతో ఉన్న పోటీతత్వం గురించి ఆమె మాట్లాడారు. తన మొదటి రెమ్యూనరేషన్ రూ.5000 అని జయసుధ గుర్తు చేసుకున్నారు. అప్పట్లో అది చాలా పెద్ద మొత్తమని, చెక్ అందుకున్న తర్వాత తన తండ్రికి అందజేశానని తెలిపారు. ఆ రోజు సాయంత్రం చెన్నైలోని మెరీనా బీచ్‌కి కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వెళ్లి, సంతోషంగా గడిపిన క్షణాలను వివరించారు.కెరీర్ తొలినాళ్లలో తండ్రి అన్నీ చూసుకునేవారని, పెద్దగా పొదుపు చేయడం వంటివి తెలియవని చెప్పారు. దాదాపు 40 ఏళ్ల వయస్సులో మాత్రమే తాను బ్యాంకింగ్ వ్యవహారాలను నేర్చుకోవడం ప్రారంభించానని అన్నారు. నటిగా తనను తీర్చిదిద్దిన శిల్పు ముగ్గురు దిగ్దర్శకుల గురించి చెబుతూ.. కె.బాలచందర్ తనను సహజ నటనకు ప్రోత్సహించారని, ఆయన చిత్రాలు కమర్షియల్ ధోరణికి భిన్నంగా ఉండేవని వివరించారు. బాలచందర్ పాఠశాల నుండి వచ్చిన కమల్ హాసన్ వంటి నటులతో కలిసి తాను పెరిగానని, ఆ ప్రభావంతో సహజమైన, బలమైన పాత్రలను చేయాలనే కోరిక తనలో కలిగిందని పేర్కొన్నారు. తర్వాత కె. రాఘవేంద్ర రావు సినిమాల్లో నటించడం ఒక కొత్త ప్రయాణమని, ఆయన సాంకేతికంగా మెరుగైన, గ్లామరస్ పాత్రలను అందించారని తెలిపారు. బాలచందర్ శైలిని అనుసరించకుండా, తనదైన శైలిలో మరింత గ్లామర్‌ను జోడించి చిత్రాలు తీశారని జయసుధ పేర్కొన్నారు. ఇక దాసరి నారాయణరావు చిత్రాలు మహిళా ప్రాధాన్యతతో, శక్తివంతమైన పాత్రలతో తనను ప్రేక్షకులకు మరింత దగ్గర చేశాయని చెప్పారు. స్త్రీల జీవితంలోని వివిధ షేడ్స్‌ను దాసరి అద్భుతంగా ఆవిష్కరించారని ఆమె ప్రశంసించారు.తోటి హీరోయిన్స్ శ్రీదేవి, జయప్రదలతో పోటీ గురించి మాట్లాడుతూ.. తాను కేవలం తన నటనకు మాత్రమే గుర్తింపు రావాలని కోరుకునేదానినని స్పష్టం చేశారు. “ఆ అమ్మాయికి ఎన్ని పాటలు ఉన్నాయి, ఎంత గ్లామర్‌గా చూపిస్తారు అనేది నాకు అనవసరం. థియేటర్ నుంచి బయటికి వచ్చేటప్పుడు జయసుధ బాగా యాక్ట్ చేసింది అనాలి” అని భావించానని అన్నారు. ప్రేమాభిషేకం సినిమాలో శ్రీదేవితో కలిసి నటించిన సందర్భాన్ని జయసుధ గుర్తుచేసుకున్నారు. ఆ చిత్రంలో ఒక ప్రాస్టిట్యూట్ పాత్రను, మేకప్ లేకుండా నటించడానికి దర్శక, నిర్మాత నరసింహారావు తొలుత సంకోచించారని, కానీ దాసరి నారాయణరావు ఒప్పించారని తెలిపారు. శ్రీదేవి పక్కన మేకప్ లేకుండా నటించి, తన నటనకు ఉత్తమ ఫిల్మ్‌ఫేర్, నంది అవార్డులు గెలుచుకున్నానని, అది తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని జయసుధ వెల్లడించారు.





# ఇది ఆకు కాదు అమృతం అన్నా తక్కువే..

తిప్పతీగ, సహజంగా పొలాల గట్లపై, పిచ్చి పొదలలో  పెరిగే ఒక ఔషధ మొక్క. దీనిని ఆయుర్వేద వైద్య శాస్త్రంలో ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నప్పటికీ, కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో దీని ప్రాధాన్యత మరింత పెరిగింది. తిప్పతీగలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని, ముఖ్యంగా రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుందని శాస్త్రీయ పరిశోధనలు నిరూపించాయి.

తిప్పతీగలోని ఫైటోకెమికల్స్: తిప్పతీగలో 35 రకాలకు పైగా శక్తివంతమైన ఫైటోకెమికల్స్ ఉన్నాయని గుర్తించారు. వీటిలో ముఖ్యంగా 15 రకాల ఆల్కలాయిడ్స్, 6 రకాల గ్లైకోసైడ్స్, 5 రకాల డైటెర్పినాయిడ్స్, 4 రకాల స్టిరాయిడ్స్, 5 రకాల ఆలిఫాటిక్ కాంపౌండ్స్ ఉన్నాయి. ఈ రసాయనాల సమ్మేళనమే తిప్పతీగకు దాని ఔషధ గుణాలను అందిస్తుంది.

శాస్త్రీయ పరిశోధనలు: 2016లో లక్నోలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ అండ్ అరోమాటిక్ ప్లాంట్స్ 170 పరిశోధనా పత్రాల సారాంశాన్ని విశ్లేషించి, తిప్పతీగ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాలను నిర్ధారించింది.

రోగనిరోధక శక్తిని పెంచే విధానం:

1. ూ హెల్పర్ కణాల పెంపు: వైరస్‌లు లేదా బ్యాక్టీరియాలు శరీరంలోకి ప్రవేశించిన వెంటనే వాటిని గుర్తించి, రోగనిరోధక వ్యవస్థకు సమాచారం అందించే ముఖ్యమైన కణాలు ూ హెల్పర్ కణాలు. తిప్పతీగ ఈ కణాల సంఖ్యను గణనీయంగా పెంచుతుంది. ఫలితంగా, శరీర రక్షణ వ్యవస్థ త్వరితగతిన స్పందించి, దాడిని సమర్థవంతంగా ఎదుర్కొంటుంది.

2. మాక్రోఫేజ్ కణాల క్రియాశీలత: ూ హెల్పర్ కణాలు సమాచారం ఇచ్చిన వెంటనే, రక్తంలో సంచరించే మాక్రోఫేజ్ కణాలు (డిఫెన్స్ ట్రైనింగ్ పొందిన మోనోసైట్‌లు) రంగంలోకి దిగుతాయి. ఈ కణాలు వైరస్‌లు, బ్యాక్టీరియాలను మింగివేస్తాయి. తిప్పతీగ ప్రభావంతో మాక్రోఫేజ్ కణాల లోపల ఉండే లైసోజోమ్‌ల సంఖ్య పెరుగుతుంది, ఇవి మింగబడిన సూక్ష్మక్రిములను త్వరితగతిన భస్మం చేసి శరీరానికి హాని చేయకుండా చేస్తాయి.

3. యాంటీబాడీల ఉత్పత్తి: తిప్పతీగ దీ కణాలను ప్రేరేపించి, యాంటీబాడీల ఉత్పత్తిని పెంచుతుంది. ఈ యాంటీబాడీలు భవిష్యత్తులో అదే వైరస్ లేదా బ్యాక్టీరియా మళ్లీ దాడి చేసినప్పుడు శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి.

యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు:

ఊబకాయులలో ప్రయోజనం: తిప్పతీగలో ఉండే అరబినో గాలాక్టిన్ అనే రసాయనం ఊబకాయులలో అధిక ఇన్ఫ్లమేషన్ నుండి రక్షణ కల్పిస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు ఊబకాయులలో ఇన్ఫ్లమేషన్ మరింత తీవ్రమై పరిస్థితి విషమించకుండా ఇది సహాయపడుతుంది.

హానికర రసాయనాల నియంత్రణ: వైరస్ లేదా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు శరీరంలో ఇంటర్‌లూకిన్-6ఆల్ఫా  వంటి కొన్ని రసాయనాలు అధికంగా విడుదలవుతాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను పెంచి, ఊపిరితిత్తులు వంటి అవయవాలకు నష్టం కలిగిస్తాయి. తిప్పతీగలోని రసాయనాలు ఈ హానికర కెమికల్స్ విడుదలను తగ్గించి, శరీరం ఇన్ఫ్లమేషన్ నుంచి త్వరగా కోలుకోవడానికి సహాయపడతాయి.

తిప్పతీగను ఎలా ఉపయోగించాలి?

తాజా ఆకులు : తిప్పతీగ ఆకులను బాగా కడిగి ముద్దగా నూరి, కొద్దిగా తేనె కలిపి తీసుకోవచ్చు. లేదా, ఆకులను నీటిలో వేసి (ఒక లీటరు నీరు సగం అయ్యేంత వరకు) మరిగించి, వడగట్టిన కషాయాన్ని తేనెతో కలిపి త్రాగవచ్చు.

తిప్పతీగ పొడి : మార్కెట్‌లో లభించే తిప్పతీగ పొడిని ఒక స్పూన్ తీసుకుని తేనెతో కలిపి నేరుగా తినవచ్చు. లేదా, ఒక స్పూన్ పొడిని 100-150 మి.లీ నీటిలో వేసి, అది సగం అయ్యేంత వరకు మరిగించి, వడగట్టి, తేనెతో కలిపి డికాక్షన్ లాగా తీసుకోవచ్చు. తిప్పతీగను ఈ వివిధ రూపాల్లో ఉపయోగించడం ద్వారా, శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, వైరస్లు.. బ్యాక్టీరియాలతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. ఈ ప్రయోజనాలన్నీ శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవాలు.



# ఉదయాన్నే ఓ కప్పు వాము నీరు తాగండి చాలు..

ప్రస్తుత ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చాలామంది అధిక బరువు, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యలకు పరిష్కారంగా అనేక వ్యాయామాలు ప్రయత్నించినప్పటికీ ఫలితం కనిపించని వారికి.. వాము నీరు ఒక సహజసిద్ధమైన, ప్రభావవంతమైన పరిష్కారం. డయాబెటిస్, అధిక లేదా తక్కువ రక్తపోటు, మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి వంటి అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందడానికి వాము నీరు ఎంతగానో సహాయపడుతుంది. మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి వాము ఒక అద్భుతమైన ఔషధం. ఆయుర్వేద మూల గ్రంథమైన అష్టాంగ హృదయంలో మహర్షి వాగ్భటాచార్య వామును వాత, పిత్త, కఫ నాశకారిణిగా వర్ణించారు. అంటే, కడుపులో ఏర్పడే గ్యాస్ (వాతం), ఎసిడిటీ (పిత్తం), శ్లేష్మం (కఫం) వంటి సమస్యలను ఇది నివారిస్తుంది. వాత దోషం వల్ల వచ్చే కీళ్ల నొప్పులు, శరీర నొప్పులు, గుండెలో నొప్పి వంటి సమస్యలకు వాము నీరు పరిష్కారం చూపుతుంది. వాములో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ప్రోటీన్, కాల్షియం, ఐరన్, నికోటిన్ ఆసిడ్, కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి.

# చితకొట్టిన సంజూ శాంసన్..

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 ముగిసిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (×జజ) తాజాగా టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్ల హవా కొనసాగుతోంది. ముఖ్యంగా కేరళ స్టార్ బ్యాటర్ సంజు శామ్సన్ అద్భుతమైన ఫామ్‌తో ర్యాంకింగ్స్‌లో భారీ జంప్ చేశాడు. వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన సంజు, ఏకంగా 18 స్థానాలు ఎగబాకి ప్రస్తుతం 22వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. సంజు 80.25 సగటుతో 321 పరుగులు చేసి టోర్నీలోనే టాప్ స్కోరర్లలో ఒకడిగా నిలిచాడు.

ఇషాన్ కిషన్ జోరు.. టాప్‌లో అభిషేక్

మరోవైపు యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కూడా ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ప్రపంచ రెండో ర్యాంకుకు చేరుకున్నాడు. ఇషాన్ 871 రేటింగ్ పాయింట్లతో దూసుకుపోతున్నాడు. ఇక టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ తన అగ్రస్థానాన్ని పదిలపరుచుకున్నాడు. వరల్డ్ కప్ ఆద్యంతం మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన అభిషేక్, ప్రస్తుతం ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. భారత కుర్రాళ్లు మొదటి రెండు స్థానాల్లో ఉండటం క్రికెట్ అభిమానులకు పండగ లాంటి వార్తే.

సూర్య, తిలక్ వర్మలకు నిరాశ

భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, యువ సంచలనం తిలక్ వర్మలకు మాత్రం ఈసారి ర్యాంకింగ్స్‌లో చుక్కెదురైంది. వరల్డ్ కప్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన సూర్యకుమార్, రెండు స్థానాలు దిగజారి 9వ ర్యాంకుకు పడిపోయాడు. ప్రస్తుతం సూర్య రేటింగ్ 722గా ఉంది. అలాగే తిలక్ వర్మ కూడా కొన్ని స్థానాలు నష్టపోయాడు. అయితే ప్రపంచ వ్యాప్తంగా టాప్-10 బ్యాటర్లలో ముగ్గురు భారతీయులే ఉండటం విశేషం.

ప్రపంచ టాప్-5 బ్యాటర్లు వీరే

ప్రస్తుత ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ ప్రకారం అభిషేక్ శర్మ (భారత్) మొదటి స్థానంలో ఉండగా, ఇషాన్ కిషన్ (భారత్) రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ ఒక స్థానాన్ని కోల్పోయి 848 రేటింగ్‌తో మూడో స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ హిట్టర్ ఫిల్ సాల్ట్ నాలుగో స్థానానికి పరిమితం కాగా, శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సంక ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. వరల్డ్ కప్ విజయంతో టీమిండియా ప్లేయర్లు తమ ఆధిపత్యాన్ని చాటుకుంటున్నారు.




# 27 ఏళ్ల నాటి చెత్త రికార్డు బద్దలు.

క్రికెట్ ప్రపంచంలో పాకిస్తాన్ జట్టుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మీర్‌పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మొదటి వన్డేలో పాకిస్తాన్ జట్టు అత్యంత దారుణమైన ప్రదర్శనతో కుప్పకూలిపోయింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్, బంగ్లా బౌలర్ల ధాటికి కేవలం 30.4 ఓవర్లలోనే 114 పరుగులకే ఆలౌట్ అయింది. వన్డే క్రికెట్ చరిత్రలో బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్‌కు ఇదే అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. దీనికి ముందు 1999లో బంగ్లాపై 161 పరుగులు చేసిన రికార్డు ఉండేది. ఇప్పుడు ఆ 27 ఏళ్ల నాటి చెత్త రికార్డును ప్రస్తుత పాక్ జట్టు తిరగరాసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ మేనేజ్మెంట్ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ఏకంగా నలుగురు కొత్త ఆటగాళ్లను (డెబ్యూటెంట్స్) బరిలోకి దింపింది. అందులో ముగ్గురు టాప్ ఆర్డర్ బ్యాటర్లు కాగా, ఒకరు మిడిల్ ఆర్డర్ ప్లేయర్. అయితే ఆ నలుగురూ దారుణంగా విఫలమై పాక్ పరువు తీశారు. ఓపెనర్లుగా వచ్చిన సాహిబ్జాదా ఫర్హాన్ 27 పరుగులు చేయగా, మాజ్ సదాకత్ 18 పరుగులకే పరిమితమయ్యాడు. ఇక బాబర్ ఆజం స్థానంలో నంబర్ 3లో బ్యాటింగ్‌కు వచ్చిన షామిల్ హుస్సేన్ కేవలం 4 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. వీరి ముగ్గురినీ బంగ్లాదేశ్ బౌలర్ నహిద్ రాణా ఒక్కడే వెనక్కి పంపడం విశేషం.

పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్ ఎంత ఘోరంగా ఉందంటే, నాలుగో డెబ్యూటెంట్ అబ్దుల్ సమద్ అయితే కనీసం ఖాతా కూడా తెరవలేకపోయాడు. ఆరు బంతులు ఆడిన అతను డకౌట్?గా వెనుదిరిగి తన వన్డే కెరీర్‌ను నిరాశాజనకంగా ప్రారంభించాడు. జట్టులో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ పార్టనర్ షిప్ కూడా నమోదు కాలేదు. ఓపెనింగ్ వికెట్‌కు వచ్చిన 41 పరుగులే ఈ ఇన్నింగ్స్‌లో అత్యధిక భాగస్వామ్యం అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత చివరి వికెట్‌కు వచ్చిన 32 పరుగులు జట్టును వంద దాటించాయి. బంగ్లా బౌలర్లలో నహిద్ రాణా 5 వికెట్లతో పాక్ వెన్ను విరచగా, మెహదీ హసన్ 3 వికెట్లు తీసి తన వంతు సహకారం అందించాడు.




Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In